# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ. 21.07.2022.

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సుల పోస్టర్ ను ఆవిష్కరించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గారు**

మాదక ద్రవ్యాల మత్తులో చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్న యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు, డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చేపట్టే కార్యక్రమాల పోస్టర్ ను ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్ గారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ నగరంలో. కొంతమంది యువత చెడు వ్యసనాలకు బానిసలై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు, చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తు పాడుచేసుకుంటున్నారన్నారు. నగరంలో ముఖ్యంగా గంజాయి వలన పేద, మద్యతరగతి యువత బానిసలవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలను నిరోధించేందుకై ప్రత్యేక దృష్టిపెట్టి పనిచేస్తున్నాము. యువజన సంఘాలు వీటిపై అవగాహన సదస్సులు నిర్వహించడం మంచి పరిణామం అని, ఈ విషయంలో పోలీసు యంత్రాంగం కూడా పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు పుప్పాల కృష్ణ మాట్లాడుతూ ఈ మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే దుష్ప్రభావాలను యువతలోకి తీసుకువెళ్లేందుకు అవగాహన సదస్సులు అన్ని కాలేజీలు, స్పోర్ట్స్ కేంద్రాలలో, వ్యాయామ శాలలో నిర్వహించేందుకై డివైఎఫ్ఐ ఈ కార్యక్రమాలను జరుపుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు పోలీసు యంత్రాంగం సహాయం. తప్పనిసరి అని, అడిగిన వెంటనే పోస్టర్ ఆవిష్కరణ చేసినందుకు కమీషనర్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

★★★